# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 294 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | డిసెంబర్ | 4-12-2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.





## ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం
- రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు
- ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు
- ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన
- లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన


**హైదరాబాద్డిసెంబర్ 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా -మిగతా 2 లో

## పకడ్బందీగా న్యాయ చట్టాలు

- నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు
- బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి
- భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు
- చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ



**చండీఘడ్,డిసెంబర్ 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన -మిగతా 2 లో



## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

- ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఈమెయిల్
- అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు

**న్యూఢిల్లీ,**
గత కొంతకాలంగా బాంబు బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు దేశంలోని పలు విమానాశ్రయాలు, విమానాల్లో బాంబు ఉన్నట్టుగా బెదిరింపు కాల్స్ -మిగతా 2 లో



## హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మారుస్తాం

- హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా
- ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు
- నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా?
- కిషన్ రెడ్డిని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం
- ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకురాలేదు
- కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి
- పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్
- అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ దే
- రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో రైజింగ్ ఉత్సవాల నిర్వహణ

**హైదరాబాద్డిసెంబర్ 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్**
హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద గల -మిగతా 2 లో




## త్వరలో పంచాయతీ ఎన్నికలకు నగరా

- పంచాయతీరాజ్ చట్టసవరణపై ప్రభుత్వం కసరత్తు
- రిజర్వేషన్ల కాలపరిమితిలో మార్పుకు సన్నద్ధం
- కలెక్టర్, ఉప సర్పంచ్ అధికారాలకు కోతవిధించే అవకాశం

**హైదరాబాద్**
తెలంగాణలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా మోగనుంది. అయితే అది బీసీ కులగణన తర్వాతే. అందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో 12,992 పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్ కాల పరిమితి ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు నడుస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంచుతామని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల హామీ ఇవ్వడంతో అందుకు తగ్గట్టుగా ఇప్పుడు బీసీ కుల -మిగతా 2 లో

## నియంత పాలనకు చరమ గీతం పాడి ఏడాది

- గడీల పాలనతో రాష్ట్రం విసిగిపోయింది
- కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్



**హైదరాబాద్,డిసెంబర్ 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
రాష్ట్రంలో నియంత పాలనకు చరమ గీతం పాడి ఏడాది అయ్యింది. ప్రజా పాలన ఏర్పాటుకు సంపూర్ణంగా సహకరించిన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ గడీల పాలన, ఫామ్ హౌస్ పాలనతో విసిగిపోయింది తెలంగాణ. అవినీతి, కుటుంబ పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటైంది. సంపూర్ణ మెజారిటీ ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు.ఏడాది పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మిగతా మంత్రుల సమిష్టి నిర్ణయాలతో తొలి ఏడాది -మిగతా 2 లో

## మట్టిలో మాణిక్యం

- పల్లెటూరు నుండి. పాన్ ఇండియా స్థాయికి
- ఈ జన్మ నా పాటకే అంకితం అంటూ పల్లెపాటకు ప్రాణం, ప్రపంచానికి స్ఫూర్తి.
- ఫీలింగ్ పాటతో దేశమంతా ఉర్రూతలూగిస్తున్న గాయకురాలు
- తెలంగాణ జానపద గాన రత్నం దాస లక్ష్మి



**హైదరాబాద్,3 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ పల్లెల గుండె చప్పుడుగా, జానపద గానానికి ప్రాణంగా వెలిగిపోతున్న ఒక చిరునామా దాస లక్ష్మి. ముధోల్ మండలం గన్నోర గ్రామంలో పుట్టి, పల్లె పాటలతో ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని పరిచయం చేస్తూ, ఇప్పుడు సినీ సంగీత రంగానికీ తనదైన ముద్ర వేశిన ఈ జానపద గాయకురాలు, తెలంగాణ గుండెల్లో నిత్యస్థానం పొందింది. ఆమె పాడిన పాటల సంఖ్య విశేషమే. ఇప్పటి వరకు 750కు పైగా జానపద గీతాలను తన స్వరంతో -మిగతా 6 లో

# హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా మారుస్తాం

(మొదటి తరువాయి)

హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రైజింగ్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా మూసీ సుందరీ కరణ పేరుతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి విషయంలో తాము వెనకడుగు వేయబోమన్నారు. హైదరాబాద్ నగరం అంటేనే దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు గల నగరంగా పేరుగాంచిందన్నారు. ఈ నగరం ఎందరో యువకులకు ఉపాధినిస్తుందని, ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఎందరో నాయకులు, ఐటీ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి నగరం అభివృద్ధికి దోహద పడ్డారన్నారు. పిజెఆర్ వల్లే గోదావరి జలాలు నగరానికి వచ్చాయని తెలిపారు. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలకు పోటీనిచ్చే సత్తా ఉన్న నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎంతెలిపారు. ఎన్నో కంపెనీలు ఇక్కడ ఉన్నాయని, ప్రభుత్వానికి 65 శాతం ఆదాయం ఇక్కడి నుండే వస్తుందన్నారు. తెలంగాణ మణిహారంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం సాగిస్తున్నామని, 7 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి హోదాలో గల సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, కేంద్రంతో మాట్లాడి ఒక్క రూ.10 వేల కోట్లు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట తాము నిర్వాసితులకు అండగా నిలబడుతుంటే, అక్కడికి వెళ్లి నిద్రలు చేయడం మాని కేంద్రం నుండి నిధులు తీసుకురావాల్సిన భాద్యత కిషన్ రెడ్డిపై ఉందన్నారు. ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకు రాలేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలని, నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా? మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎంత నిధులు తీసుకొస్తవ్ అంటూ సీఎం ప్రశ్నించారు. పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కి పరిమితమై, తాము చేసే అభివృద్ధికి అడ్డు పెట్టడం ఎలా అంటూ ఆలోచిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. ట్యాంక్ బండ్ నీరు పాలమాదిరిగా మారుస్తామని హామీలిచ్చి, పదేళ్లు అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ ఎస్ , బీజేపీలపై చర్చించేందుకు తాను సిద్దమని, మీ పాలసీ డాక్యుమెంట్ ను తెలంగాణ సమాజానికి చూపించండంటూ సీఎం సవాల్ విసిరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి తాము కట్టుబడి, వేల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తామని, అఖిల పక్ష సమావేశం సైతం నిర్వహిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ఏమేమి సలహాలు ఇస్తారో ఇవ్వండి అంటూ సీఎం పిలుపునిచ్చారు. రాజధాని గుండా ప్రవహిస్తున్న మూసీ నదికి పునరుజ్జీవం తీసుకువచ్చి మురికి కూపంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు. దాంతో పాటు హైదరాబాదు నగరాన్ని గ్లోబల్ సిటీగా మార్చి పర్యాటకంగా, అందంగా అభివృద్ధి చేసి, మూసిని జీవ నదిగా మార్చాలని తమ ప్రభుత ముందుకుపోతందన్నారు. ఇది ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల పైగా ప్రవహిస్తున్న మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి పునరుజ్జీవం తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నది. గోదావరి నీళ్లను తీసుకువచ్చి మూసీలో కలిపి పునరుజ్జీవం తీసుకువస్తామన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి విద్య ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించలేమన్న భయంతో కుట్రపూరితంగా బిఆర్ఎస్ తన సోషల్ మీడియా ద్వారా ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. హైదరాబాద్ నగరం మీద ప్రేమ, పేదవాళ్లపై అభిమానం ఉంటే సహకరించాల్సింది పోయి కుట్రలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో హైదరాబాద్ మహానగర అభివృద్ధి కోసం పది వేల కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు.

# త్వరలో పంచాయతీ ఎన్నికలకు నగరా

(మొదటి తరువాయి)

గణన జరుగుతోంది. ఈ సర్వే తర్వాత బీసీ జనాభా దామాష పద్దతిన పంచాయతీలు బీసీలకు రిజర్వే చేయనున్నారు. అయితే ఇందు కోసం పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులు చేయాల్సి ఉంది. అందుకు తగ్గట్టుగా వచ్చే శాసనసభ సమావేశాల్లో పంచాయతీ రాజ్ బిల్లులో సవరణలు చేయనున్నారు. కేవలం బీసీ రిజర్వేషన్ల కోసమే కాకుండా మరి కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని పంచాయతీ రాజ శాఖ అధికారులు చెబుతున్నారు. బీఆర్ఎస్ సర్కార్ హాయంలో అంటే 2018లో పంచాయతీ రాజ్ బిల్లు తీసుకువచ్చింది. అందులో పదేళ్ల కోమారు అంటే రెండు టర్మ్‌ల తర్వాతే రిజర్వేషన్ల మార్పుపై నిర్ణయం తీసుకునేలా చట్టంలో పేర్కొంది. అంతకు మునుపు ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్లు మార్పు ఉండేది. కాని కేసీఆర్ హాయంలో దాన్ని పదేళ్లకు చేసింది. ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్ల మార్పు వల్ల ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయని, అభివృద్ధి కుంటుపడుతుందని అప్పటి ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ సర్కార్ దీన్ని ఐదేళ్లకు కుదించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు బిల్లులో మార్పులు తెచ్చేందుకు పంచాయతీ రాజ్ శాఖ సిద్దమవుతోంది. ప్రస్తుత పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌లను సస్పెండ్ చేసే అధికారం కలెక్టర్లకు ఉంది. అయితే సర్పంచ్‌లు ప్రజల చేత ఎన్నుకోబడిన వారు. వారిని తొలగించే అధికారం కలెక్టర్లకు కట్టబెట్టడంపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సర్పంచ్‌లు దీన్ని వ్యతిరేకించారు. ప్రజా ప్రతినిధులు ఈ అధికారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు రేవంత్ సర్కార్ సానుకూలంగా స్పందించింది. వచ్చే బిల్లులో ఈ మేరకు కలెక్టర్ అధికారాలకు కోత పడనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ కట్టబెట్టింది. దీంతో పంచాయతీలో సర్పంచ్ ఏ పని చేయాలన్నా ఉప సర్పంచి సంతకం పెడితేనే నిధులు విడుదల అయ్యే పరిస్థితి. దీంతో చాలా పంచాయతీల్లో సర్పంచ్ ఓ పార్టీ వ్యక్తి అయితే, ఉప సర్పంచ్ మరో పార్టీ వ్యక్తి ఎన్నికవడం జరిగింది. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ ఆ పంచాయతీ అభివృద్ధి కుంటుపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే అప్పటి ప్రభుత్వం ఉపసర్పంచ్‌కు చెక్ పవర్ ఇవ్వడం ద్వారా సర్పంచ్ అవినీతికి పాల్పడకుండా ఉంటారన్న ఉద్దేశాన్ని వెలిబుచ్చింది. అయితే దీనిపై సర్పంచ్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. సర్పంచ్‌తో సమానంగా ఉప సర్పంచ్‌కు చెక్ పవర్ ఇస్తే తమ పదవికి విలువ ఏంటని పార్టీ వేదికలపైన ప్రశ్నించిన సందర్భాలున్నాయి. వచ్చే బిల్లులో ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దు చేసే దిశగా పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులున్నాయి. ఉప సర్పంచ్‌కు బదులు పంచాయతీ కార్యదర్శికి ఆ అధికారం ఇచ్చే అవకాశం ఉంది.పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలి. ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారు పోటీకి అనర్హులు. అయితే మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపాలిటీల్లో కార్పోరేటర్లకు, మున్సిపల్ ఛైర్మన్లకు ఇలాంటి నిబంధన లేదు. అదే రీతిలో కార్పోరేషన్లలో కార్పోరేటర్లకు, మేయర్ ఎన్నికకు ఈ నిబంధన లేదు. కేవలం పంచాయతీ రాజ్ చట్టంలోనే పేర్కొనడంపై విమర్శలు వచ్చాయి. దీన్ని మార్చాలన్న డిమాండ్ ఉంది. ఈ దఫా అసెంబ్లీసమావేశాల్లో ఈ దిశగా మార్పు ఉండే అవకాశం ఉంది. సర్పంచ్‌లకు ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయరాదన్న నిబంధన తొలగించి పోటీకి వెసులుబాటు కల్పించవచ్చు.ప్రతీ మండలంలో జనాభాను బట్టి ఎంపీటీసీ స్థానాలు ఉంటాయి. ప్రతీ ఐదు వేలమందికి ఓ ఎంపీటీసీ ఉండే అవకాశం ఉంది. అయితే మారిన జనాభా నిష్పత్తిని బట్టి ఎంపీటీసీల సంఖ్య పెరగలేదు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న మండలాలు ఉన్నాయి. ఐదు కన్నా తక్కువ మంది ఎంపీటీసీలున్న మండలాలు ఉన్నాయి


# పెళ్లి పీటలెక్కనున్న పివి సింధు

**22న స్టార్ బ్యాడ్మింటన్ వివాహం**

**హైదరాబాద్‌కు చెందిన వెంకటదత్తసాయితో మనువు**

**22న ఉదయపూర్‌లో పెళ్లి..24న హైదరాబాద్‌లో రిసిప్షన్**

**హైదరాబాద్,డిసెంబర్ 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** :భారత బ్యాడ్మింటన్ స్టార్, డబుల్ ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు పెట్టిపీటలు ఎక్కబోతోంది. త్వరలో పెళ్లి చేసుకోబోతోంది. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయిని సింధు మనువాడనుంది. వీరి వివాహం ఈనెల 22న ఉదయ్‌పూర్‌లో అంగరంగా వైభవంగా జరగనుంది. ఈ విషయాన్ని సింధు తండ్రి పీవీ రమణ వెల్లడించారు. కాగా, సింధు పెళ్లి చేసుకునే వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు కుటుంబాలకు ఎప్పటినుంచో పరిచయం ఉంది. ఆ పరిచయం కాస్తా ఇప్పుడు బంధుత్వంగా మారబోతోంది. 'మా రెండు కుటుంబాలకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. కానీ నెల క్రితమే పెళ్లి ఖాయమైంది. జనవరి నుంచి సింధు వరుస టోర్నీలు ఆడబోతోంది. అందుకే సాధ్యమైనంత



తొందరగా పెళ్లి చేయాలని భావించాం. డిసెంబర్ 22న పెళ్లి వేడుక జరిపించేయాలని ఇరు కుటుంబాలు నిర్ణయించుకుని ముహూర్తం పెట్టించాం. 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఉంటుంది. వచ్చే సీజన్ చాలా ముఖ్యమైనది కాబట్టి సింధు త్వరలోనే ప్రాక్టీస్ కూడా మొదలుపెడుతుంది' అని ఆమె తండ్రి పీవీ రమణ తెలిపారు. ఇక డిసెంబర్ 20న సింధు పెళ్లి వేడుకలు మొదలు కానున్నాయి. సింధు పెళ్లి ప్రకటనతో ఆమెకు కాబోయే భర్త గురించి నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు. ఆయన ఎవరు, ఏం చదువుకున్నారు..? వంటి వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో వెంటక దత్త సాయి గురించి ఆసక్తికర విషయాలు మీకోసం.. హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయి ఫౌండేషన్ ఆఫ్ లిబరల్ అండ్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ నుండి లిబరల్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌లో డిఎ÷-లొమా పొందారు. 2018లో గ్యాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఫ్లేమ్ యూనివర్సిటీ నుంచి అకౌంటింగ్, ఫైనాన్స్‌లో బీబీఏ పట్టా అందుకున్నారు. ఇక బెంగళూరులోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో డాటా సైన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ కూడా పూర్తి చేశారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)తోనూ అతడికి అనుబంధం ఉన్నట్లు తెలిసింది. ఇప్పటి వరకూ అందుబాటులో ఉన్న సమాచారం మేరకు.. జేఎస్‌డబ్ల్యూలో (జిందాల్ సౌత్ వెస్ట్) వెంటక దత్త సాయి తన కెరీర్‌ను మొదలు పెట్టినట్లు తెలిసింది. అక్కడ అతను సమ్మర్ ఇంటర్న్‌గా, ఇన్-హౌస్ కన్సల్టెంట్‌గా పనిచేశారు. తన విధుల్లో భాగంగా జేఎస్‌డబ్ల్యూ యాజమాన్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతోనూ కలిసి పనిచేసినట్లు తెలిసింది.

## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

(మొదటి తరువాయి)

చేసిన ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. దుండగుల బెదిరింపు కాల్స్‌తో అటు ప్రజలు, ఇటు అధికార యంత్రాంగాన్ని టెన్షన్‌లో పడేస్తుంటారు. తాజాగా ప్రపంచంలోని ఏడు వింతల్లో ఒకటైన తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు మెయిల్ రావటం కలకలం రేపింది. తాజ్ మహల్ ను పేల్చివేస్తామంటూ ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఓ ఈమెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు రంగంలోకి దిగారు. ఆగ్రాలోని తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేసినట్టుగా అధికారులు వెల్లడించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాజ్ మహల్ వద్ద బాంబ్ డిస్పోజల్ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్స్‌తో రంగంలోకి దిగారు. తాజ్‌మహల్ పరిసర ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, ఇతర బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాయి. కానీ అక్కడ అనుమానస్పద వస్తువులు ఏమీ కూడా కనపించలేదని అధికారులు వెల్లడించారు. తాజ్‌మహల్‌కు వచ్చిన బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై విచారణ చేస్తున్నామని ఏసీపీ తాజ్ సెక్యూరిటీ సయ్యద్ అరీబ్ అహ్మద్ తెలిపారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మెయిల్ వచ్చిన వెంటనే ఆగ్రా పోలీసులకు, ఇతర ఉన్నతాధికారులకు సమాచారం అందించామని ఉత్తరప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ దీప్తి వాత్స పేర్కొన్నారు.

## పకడ్బందీగా న్యాయ చట్టాలు

(మొదటి తరువాయి)

70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్య్రం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది' అని పేర్కొన్నారు. 'చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యాంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ ప్రక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

## నియంత పాలనకు చరమ గీతం పాడి ఏడాది

(మొదటి తరువాయి)

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో వెలిగిపోతోందన్నారు. ప్రస్తుతం రైజింగ్ తెలంగాణగా ఉందన్న విషయం ప్రజలకు అందరికి తెలుసన్నారు.
దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేనంత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు టీపీసీసీ. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సదుపాయం, ఆరోగ్య శ్రీ 10 లక్షల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ కనెక్షన్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ కోసం 21 వేల కోట్ల రూపాయల కేటాయించిందన్నారు. దీని ద్వారా 23 లక్షల మందికి లబ్ది జరిగిందన్ని విషయాన్ని వక్కానించారు మహేష్‌కుమార్. ధాన్యం 500 రూపాయల బోనస్‌తో రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఒక్క ఏడాదిలో సుమారు 54 వేల 500 ఉద్యోగాలు ఇచ్చి యువతను అదుకుందని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ లు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. డ్రగ్స్ నివారణకు కృషి జరుగుతోందని వివరించారు.ఇక మూసీ నది పునర్జీవనం ఒక అద్భుతమైన పథకంగా వర్ణించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఓ వైపు పథకాలు.. మరోవైపు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఏడాదిలో అన్ని రకాలుగా సహకరించిన ప్రజలకు తన వంతు ధన్యవాదాలు తెలిపారు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్.

## ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్? కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్? న్యూస్? చెప్పింది. రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు.

# పోరాట యోధుడు శ్రీకాంతా చారి..

**-తెలంగాణ అమరునికి నివాళులర్పించిన నారోజు కుమారస్వామి.**



ఎల్బీనగర్,డిసెంబర్ 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )
తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు విశ్వకర్మ ముద్దు బిడ్డ కాసోజు శ్రీకాంత చారి 15వ వర్ధంతి సందర్భంగా ఎల్ బీ నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించిన శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నారోజు కుమారస్వామి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మలిదశ తెలంగాణ ఉద్యమపోరులో విశ్వకర్మ ముద్దుబిడ్డ కాసోజు శ్రీకాంతాచారి చేసిన త్యాగం మరువలేనిది అని ఆయన అన్నారు. అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతా చారి అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకాంత చారి తల్లి శంకరమ్మకు నామినేటెడ్ పదవి ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం శ్రీకాంత చారి తల్లి శంకరమ్మకు నామినేటెడ్ పదవి ఇచ్చి గౌరవించాలని ఆయన కోరారు, అలాగే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన ఎంతో ప్రతిష్టాత్మకమని అలాగే ఈ సర్వేలో పంచ దాయులను ఒకే (విశ్వకర్మ) కులంగా పరిగణించాలని ఇటీవలే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రభుత్వం ఆదిశగా త్వరగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి బండోజు రవి చారి, ప్రధాన కార్యదర్శి బండికట్ల వెంకటేష్ చారి, సభ్యులు దత్తశ్రీ భరత్ చారి, కలకొండ శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండలో వేముల లక్ష్మమ్మకు సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ




వెల్దండ, డిసెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
వెల్దండ మండల పరిధిలోని పెద్దాపురం గ్రామానికి చెందిన వేముల లక్ష్మమ్మ, వేముల లక్ష్మయ్య గౌడ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్‌ఓసి ఈరోజు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశ మల్ల, వేముల కృష్ణ గౌడ్, వెంకటేష్, కాటిక మహేష్, కేశ మల్ల మహేష్, కొప్పుల జగను తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్లో ఘనంగా శ్రీకాంతచారి 15వ వర్ధంతి వేడుకలు



కడ్తాల్,డిసెంబర్ 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలిప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి వేడుకలు కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం అయిన మాట్లాడుతూ శ్రీకాంత్ చారి తొలి ప్రాణ త్యాగమే రాష్ట్ర ఏర్పాటుకు పునాది పడిందని తెలిపారు. రాష్ట్రం కోసం తన నిండు ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి శ్రీకాంత్ చారి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, నాయకులు నరసింహ, లక్ష్మణాచారి, శ్రీను నాయక్, పాండు నాయక్, రామచంద్రయ్య, మహేష్, వెంకటేష్ ,అంజి ,శ్రీను ,కృష్ణ, కుమార్, పాండు, దేవా, మల్లేష్ ,వెంకటేష్, సూర్య, బన్సీ ,యాదయ్య, కిషన్, నాగేష్, రాజేష్, సక్రు, జగన్, వినోద్ , శ్రీకాంత్, టిల్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తో మరొక ఎమ్మెల్సీ భేటీ

**ఎమ్మెల్సీ కవితతో, పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ**



హైదరాబాద్,నవంబర్ 03(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
ఉమ్మడి పాలమూరు నియోజకవర్గ ప్రజలతో నిత్యం కలిసి ఉంటూ, ప్రజా సమస్యలను తనదైన శైలిలో తీర్చుకుంటూ ముందుకు వెళుతున్న పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అభినందించారు. పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించడం జరిగింది. ఈ మర్యాదపూర్వక భేటీలో పార్టీ విషయాలను, నియోజకవర్గ విషయాలను, ప్రజా సమస్యలను పరస్పరం చర్చించుకున్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ






ఆమనగల్లు,3 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అమనగల్లు పట్టణంలోని అయ్యప్పకొండ వద్ద ఏలే శివ నరేష్ స్వామి అధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక పూజలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు, గురుస్వామి తల్లోజు ఆచారి మరియు ఆధ్యాత్మిక గురువులు శివనంద స్వామి విచ్చేసి, స్వాములకు మరియు భక్తులకు ఆధ్యాత్మిక సందేశం ఇచ్చారు. ఈ మహా పడిపూజలో అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు, శివ స్వాములు మరియు సన్నిదానం స్వాములు పాల్గొని భక్తి పరమైన కార్యక్రమాలలో పాల్గొన్నారు.


## కేరళలో పతనంతిట్ట జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు

శబరిమల,3 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):
-నైరుతి బంగాళఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో కేరళ రాష్ట్రంలో కూడా భారీ వర్షాలు.
-శబరిమలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం...
-పంబ, సన్నిధానంలో ఉదయం నుండి కురుస్తున్న వర్షంతో పంపానదిలో పెరుగుతున్న నీటి ప్రవాహం
-ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అయ్యప్ప భక్తులు..



-జోరు వర్షంలోనే అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకుంటున్న భక్తులు..
ఎడతెరిపి లేని వర్షంలో కూడా శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు.... ఎన్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక, రాపిడ్ యాక్షన్ టీం, పోలీస్ సిబ్బంది వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని భక్తులను ప్రమాదకరమైన ప్రదేశాలకు వెళ్లకుండా చూడాలని పతనంతిట్ట కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. శబరిమలలో కొండల్లో కొండచరియలు విరిగిపడే ప్రాంతాల్లో, నదులు, అడవులు ఉన్న ప్రాంతాల్లో భక్తులను అనుమతించరాదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## అయ్యప్ప ఇరుముడి పడిపూజలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్. శ్రీనివాస్ యాదవ్




తలకొండపల్లి,3 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తలకొండపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ, ఇరుముడి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, దైవ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదపడతాయని, ప్రతి ఒక్కరు దైవ చింతనను కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శేఖర్ రెడ్డి స్వామి, రవి స్వామి, శేఖర్ స్వామి, సురేష్ రెడ్డి స్వామి, వినయ్ స్వామి, లాల్ కుమార్, వెంకటేష్ స్వామి, మహేష్ స్వామి, కార్తీక స్వామి, అంతారం శ్రీను స్వామి, జంగిలి స్వామి మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరునికి ఘనంగా నివాళులు



షాద్ నగర్ ,డిసెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ప్రత్యేక తెలంగాణ కోసం తన ప్రాణాలు అర్పించిన అమరవీరుడు శ్రీకాంతాచారి కి టిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నట్రాజన్ ఆధ్వర్యంలో ఘననివాళులు అర్పించిన టిఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, గుండు ఆశోక్, శరత్ కృష్ణ, సందీప్ సింగ్ బీఆర్ఎస్వి నాయకులు శీలం శ్రీకాంత్, తమకొండ రాజశేఖర్, హనుమంతు, నార్ల శ్రీనివాస్, సత్యం ముదిరాజ్, శేఖర్, సంజు నాయక్, ప్రవీణ్, శివ, నవీన్, తేజ యాదవ్, సాయి తేజ, శివ నాయక్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకారం




ఆమనగల్, డిసెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)
: నేడు ఆమనగల్ మరియు కల్వకుర్తి పట్టణ కేంద్రాల్లో నూతన మార్కెట్ పాలకవర్గ కమిటీలను చైర్మన్, వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఈ కార్యక్రమాలకు మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిధిగా విచ్చేయనున్నారు, అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. ఆమనగల్ పట్టణంలో ఉదయం 10:00 గంటలకు ప్రారంభం ఆమనగల్ పట్టణంలో ఉదయం 10:00 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారు. కల్వకుర్తి పట్టణంలో మధ్యాహ్నం 12:30 నిమిషాలకు కార్యక్రమం కల్వకుర్తి పట్టణంలో మధ్యాహ్నం 12:30 నిమిషాలకు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు, అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## ఘనంగా కాసోజ్ శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 03 ( నీలగిరి ఏక్స్‌ప్రెస్ )
తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా యాచారం మండల కేంద్రంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈసందర్భంగా రామాచారి, శ్రీనివాస్ చారి.. మాట్లాడుతూ... అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతా చారి అని అన్నారు.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన విశ్వబ్రాహ్మణ బీసీ ముద్దుబిడ్డ కాసోజు శ్రీకాంత్ చారి తొలి అమరుడన్నారు. కాసోజు శ్రీకాంత్ చారి ఆశలు కొనసాగించాలని, ఆయన కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని ఉండాలని కోరారు. విశ్వ బ్రాహ్మణ సంఘము నాయకులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభను విజయవంతం చేయండి

**-నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండె. పాండురంగయ్య**



ఆమనగల్,3 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనరసింహ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఆమనగల్లు మార్కెట్ కమిటీ యార్డులో ఉదయం 9.30 నిమిషాలకు కార్యక్రమం ప్రారంభం అవుతుంది అని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు,పార్లమెంట్ సభ్యులు మల్లురవి,స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్ పాల్గొననున్నారు అని నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండె.పాండురంగయ్య తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల శ్రేణులు హాజరుకావాలని పిలుపునిస్తూ ఆమనగల్లు ప్రభుత్వ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఈనెల 4న బుధవారం ఉదయం 9.30లకు ఆమనగల్లు మార్కెట్ కమిటీ యార్డులో ఏర్పాటు చేస్తున్నట్లు కండె.పాండురంగయ్య పేర్కొన్నారు.

# వికలాంగులకు సేవ చేసే అవకాశం అందరికి రాదు.

**-బ్యాటరీ ట్రై ట్రైసైకిళ్లు, విల్ చైర్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంకర్.**



కేశంపేట,3 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సమాజంలో ఒక్కొక్కరిది ఒక్కో పాత్ర ఉంటుందని,అందులో వికలాంగుల పాత్ర కూడా ప్రత్యేకం అని వారికి ప్రోత్సాహం అందించాలని కోరారు నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బ్యాటరీ ద్వారా నడిచే ట్రైసైకిళు ,,విల్ చైర్స్,ఉపకారణాలను మంగళవారం మండల మహిళా సమాఖ్య భవనంలో అధ్యక్షురాలు భాగ్యమ్మ ఆధ్వర్యంలో జిల్లా డిపిఎం. నర్సింహా తో కలసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,,,కొంతమంది పుట్టుకతో మరికొందరు కొంతమంది ప్రమాదాల వల్ల దివ్యాంగులు అవుతారని,వారికి ప్రభుత్వం తరపున , స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. వికలాంగులు, సామాన్య ప్రజలు ఒక్కటే అని తెలిపారు. అందరూ అందరిని ఆదరించుకుంటూ, ముందుకు తీసుకెళ్లాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రత్నం , ఎంపిడిఓ రవిచంద్ర రెడ్డి , ఎంపీవో కిష్టయ్య , సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి , కార్యదర్శి సుగుణమ్మ , కోశాధికారి గీత , తదితరుల పాల్గొన్నారు.

# ఆర్టీఐ కమిషనర్లను ఏర్పాటు చేయాలి

**-ఏడాదైనా వివిధ శాఖలను పూర్తి చేయకపోవడం విడ్డూరం?**

**-సమాన పరిపాలనలో జరగాలంటే అన్ని శాఖలు బాధ్యులు ఉండాలి**

**-సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్**




హైదరాబాద్,3 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్):

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మాదగోని సత్యం నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదగోని సత్యం మాట్లాడుతూ సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, యాదగిరి ముదిరాజ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతకు, సేవకు నిలువుటద్దం కొణిజేటి రోశయ్య

**-మూడో వర్ధంతి సందర్భంగా మహానేతకు నివాళి**






హైదరాబాద్,3 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సరళత, నిజాయితీ, ప్రజా సేవల నిబద్ధతకు చిరునామాగా నిలిచిన కొణిజేటి రోశయ్య, ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు. అఖండమైన ప్రజాస్వామ్య పరిపాలనలో ఆర్థిక దక్షతతో పాటు నిబద్ధతను పాతుకుపెట్టిన వ్యక్తి. నేటి రోజుల్లో రాజకీయాలను అధికారం లేదా గౌరవం కోసం కాకుండా, నిజమైన సేవ కోసం ఎలా ఉపయోగించాలో ఆయన జీవితం మార్గదర్శకంగా నిలుస్తుంది. 1933లో గుంటూరు జిల్లా వేమూరులో పుట్టిన రోశయ్య, విద్యార్థి దశ నుంచే ప్రజల సంక్షేమంపై ఆసక్తి కనబరిచాడు. గుంటూరు హిందూ కాలేజీ నుంచి విద్యనభ్యసించిన అతను, రాజకీయాల్లో ప్రవేశించి తన స్థిరమైన ఆలోచనలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాడు. ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డి అనుకోని మరణంతో రాష్ట్రం సంక్షోభంలో మునిగిపోయినప్పుడు, రోశయ్య నాయకత్వం రాష్ట్రాన్ని గాడిన పెట్టింది. ముఖ్యమంత్రిగా, ఆయన తన సంపూర్ణ అనుభవంతో రాజకీయ అస్థిరతల మధ్య కూడా శాంతి, సామరస్యం కోసమే పని చేశాడు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉన్న సందర్భాల్లోనూ, ఆయన పరిస్థితులను చాకచక్యంగా ఎదుర్కొని పరిపాలనా సామర్థ్యాన్ని ప్రదర్శించాడు. తమిళనాడు గవర్నర్‌గా రోశయ్య తన ప్రతిభను మరోసారి చాటిచెప్పాడు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి, నిష్పాక్షికతతో పాలన చేసి, రాజకీయ పార్టీలు, ప్రజల మన్ననల్ని సమానంగా పొందాడు. అనేక విజయాలను సొంతం చేసుకున్న రోశయ్య జీవితంలో అత్యంత ప్రత్యేకమైనది ఆయన సాధారణ జీవనశైలి. పదవులు, అధికారం వచ్చినప్పటికీ, వాటిని శిరస్సుపైకి ఎక్కించుకోకుండా ప్రజాసేవే తన ధ్యేయంగా జీవించాడు. ఏదీ తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదుబీ ప్రతి బాధ్యతను ప్రజల కోసం మాత్రమే నిర్వర్తించాడు. మంచి పాలన అనేది అధికారంలో ఉన్నంత కాలం మాత్రమే కాదు, అది ప్రజల హృదయాల్లో నిలిచేలా చేయాలన్న సందేశం రోశయ్య జీవితంలో స్పష్టంగా కనిపిస్తుంది. రాజకీయాల్లో చిత్తశుద్ధి, సేవా తపన, నిబద్ధత అవసరమని ఆయన చూపిన మార్గం నేటి యువతకు, నాయకులకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది. మూడో వర్ధంతి సందర్భంగా రోశయ్యకు వినమ్రమైన నివాళి. ఆయన జీవితం మనకు నేర్పిన పాఠయఅధికారాన్ని బాధ్యతగా తీసుకోవడం, దాన్ని ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించడం. అలాంటి నాయకుడిని మరోసారి చూడడం భవిష్యత్తు తరాలకు అదృష్టంగా మారుతుందేమో!

# హిందూ యువకుల ఐక్యత కోసం రక్తపరీక్ష శిబిరం



కొల్లాపూర్,3 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హిందూ యువకుల ఐక్యత కోసం రక్తపరీక్ష శిబిరం నిర్వహించారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా, విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గాయిత్రి కళాశాల, సెయింట్ జోసెఫ్ స్కూల్ మరియు పట్టణంలోని పాఠశాలలో ఉచిత రక్తపరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా, నాగర్ కర్నూల్ జిల్లా సంయోజక్ భజరంగ్ దళ్ పురెందర్ మాట్లాడుతూ, దేశంలో హిందువులు అందరూ ఒకటిగా కలిసి వసుదైక కుటుంబంగా ఉండాలని, లేని యెడల బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు మనకు కనిపిస్తాయని అన్నారు. హిందువులపై జరుగుతున్న దాడులను ఎక్కడా రాజకీయ పార్టీలు ఖండించకపోవడం హిందువులపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని, హిందువులను రాజకీయ పార్టీలు కులాల వారిగా విడదీసి, ఇస్లామిక్ దేశాలుగా మార్చి లబ్ధి పొందేందుకు చేస్తున్న కుట్రలను హిందువు ఐక్యమై తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ నాయకులు గోసంరక్షణ సంయోజక్ మహేష్, రవి, బాను, శివ, ఆది, గణేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణరథంపై శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షం..


**-తిరుచానూరు లో ఘనంగా శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవలు..**



తిరుచానూరు,3 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజైన మంగళవారం సాయంత్రం అమ్మవారు స్వర్ణరథంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 4.20 గంటల నుండి ఆలయ మాడ వీధుల్లో ఈ ఉత్సవం జరిగింది. కాంతులీనుతున్న స్వర్ణ రథంపై శ్రీ పద్మావతి అమ్మవారు విశేష స్వర్ణ, వజ్రాభరణాలను ధరించి భక్తులకు కనువిందు చేశారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని స్వర్ణరథాన్ని లాగారు.ఈ కార్యక్రమంలో జేఈవో శ్రీ వీరబ్రహ్మం, ఎస్ ఇ- 3 జగదీశ్వర్ రెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ గోవింద రాజన్, ఇతర అధికారులు పాల్గొన్నారు..

# అయ్యప్ప మాల వేసే విద్యార్థులకు ప్రత్యేక జీ.ఓ


Priyank Kanoongo
Chairperson
GOVERNMENT OF INDIA
NATIONAL COMMISSION FOR PROTECTION OF CHILD RIGHTS
New Delhi - 110 001
NCPCR
URGENT
F. No. 23019/18/2023-24/NCPCR/EDU
To,
Principal Secretaries of School Education Department of all States/UTs (as per the enclosed list)
Subject- Schools subjecting children to corporal punishment and discrimination during festivals_reg.
Madam/Sir,
The National Commission for Protection of Child Rights (NCPCR) (hereinafter referred to as "the Commission") is a statutory body constituted under Section 3 of the Commission for Protection of Child Rights (CPCR) Act, 2005 to protect the rights of children and address other related matters in the Country. The Commission is further mandated to monitor the proper and effective implementation of Protection of Children from Sexual Offences (POCSO) Act, 2012; Juvenile Justice (Care and Protection of Children) Act, 2015 and Right to Free and Compulsory Education (RTE) Act, 2009.
2. Over the years, it has been observed by the Commission through various news reports that children are subject to harassment and discrimination by the school teachers and other staff on account of celebration of festivals. It has been noticed that schools do not allow children to wear rakhi or tilak or mehandi in schools during the festival of Raksha Bandhan and subject them to harassment, both physical and mental. It may be noted that corporal punishment is prohibited in schools under Section 17 of the RTE Act, 2009.
3. Therefore, it is requested to issue necessary directions to the concerned authorities and ensure that schools do not observe any such practice that may expose children to corporal punishment or discrimination.
Yours sincerely,
(Priyank Kanoongo)

హైదరాబాద్,3 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సెంట్రల్ గవర్నమెంట్ ఒక కీలక జీవోను జారీ చేసింది. ఏ స్కూల్ లేదా కాలేజీలో కానీ, విద్యార్థులు అయ్యప్ప మాల ధరించి, బొట్టు పెట్టుకున్నందుకు తరగతుల నుండి పంపించడానికి అవకాశం ఉండకూడదని ఆ జీవోలో పేర్కొన్నారు. ఈ జీవో ఆధారంగా, ఏ విద్యాసంస్థ కూడా విద్యార్థులను వారి ఆధ్యాత్మిక ప్రమాణాలు, ఆచారాలు వల్ల పాఠశాల నుండి పంపించే హక్కు కలిగి ఉండదు. ప్రభుత్వం ఈ జీవోను జారీ చేయడానికి ప్రధాన కారణం, విద్యాసంస్థల్లో సమానత్వం, భిన్నత్వం, సహనానికి ప్రాధాన్యత ఇవ్వడం.

# మలిదశ ఉద్యమ చరిత్రలో మరువలేము నిన్ను

**-టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్**



వనపర్తి,3 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :

తెలంగాణ మలిదశ తొలి అమరుడు శ్రీకాంత్ ఆచారి వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో ఘనంగా బి ఆర్ ఎస్ నాయకులు నివాళులు అర్పించారు ఈ కా ర్యక్రమంలో గట్టు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఒక మరుపురాని వ్యక్తి శ్రీకాంతాచారి అని, మలిదశ ఉద్యమ చరిత్రలో ఆయన మరణం తెలంగాణ ప్రజలకు మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్ , నందిమల్ల అశోక్, కంచె రవి, స్టార్ రహీమ్, తిరుమల్ , నాగన్న యాదవ్ జాతృనాయక్, సూర్య వంశం గిరి, చిట్యాల రాము సయ్యద్ జామీల్, మంద రాము జె.శ్రీను, వజ్రాల రమేష్, తోటశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి సబిత గారు హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు బోనాసి రామచందర్, శ్యాం ప్రసాద్ రావు, మధుసూదన్ రావు, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తలతో కలిసి చింతల బైక్ ర్యాలీ





**ఖైరతాబాద్, డిసెంబర్ 3, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో వైఫల్యాలు ప్రజలకు చేరవేసే కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఖైరతాబాద్ అసెంబ్లీ ప్రాంతంలో జూబ్లీహిల్స్, వెంకటేశ్వర కాలనీ, బంజారాహిల్స్ డివిజన్‌లలో కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీలో ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి పాల్గొన్న కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డా.గౌతమ్ రావు, బైక్ ర్యాలీ ఇంచార్జి శ్రవణ్ యాదవ్, బిజెపి నేతలు గడ్డం వెంకటస్వామి, మెచినేని శ్రీనివాస్ రావు, బద్దం మహిపాల్ రెడ్డి, బంగారం చంద్రశేఖర్, రాఘవరెడ్డి, ముద్దంగుల శ్రీనివాస్, వినయ్ ముదిరాజ్ మరియు ఖైరతాబాద్ అసెంబ్లీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజా పాలనలో భాగంగా పాల్గొన్నారు.



**కల్వకుర్తి, డిసెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి పట్టణ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజా పాలనలో భాగంగా వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, విద్యార్థులతో కలిసి కల్వకుర్తి పట్టణంలో ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ చేశారు. మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంపు ప్రారంభోత్సవంలో కూడా ఆయన పాల్గొన్నారు. అదేవిధంగా, వెల్దండ మోడల్ స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్,వెల్దండ ఎమ్మార్వో కార్తీక్ కుమార్, ఎండిఓ సత్యపాల్ రెడ్డి, ఎంఈఓ చంద్రుడు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, వెల్దండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, పర్వత్ రెడ్డి, రసీదు, హమీదు, కొయ్యల పుల్లయ్య, మారేపల్లి శీను, కిష్టాలు, మట్ట భారతం తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంపులో పడి చిన్నారి మృతి..

**గంభీరావుపేట డిసెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రమాద వశాత్తూ నీటి సంపులో పడి చిన్నారి మృతి చెందిన ఘటన గంభీరావుపేట మండలంలోని, నర్మాల గ్రామంలో చోటుచేసుకుంది. నర్మల గ్రామానికి చెందిన ఉప్పలయ్య శ్రీనివాస్, మాధవి ల మూడవ సంతానమైన, దేవిక 18 నెలలు బాలిక ఆడుకుంటూ, నీటి సంపు వద్దకు వెళ్లి, ప్రమాద వశత్తు సంపులో పడి మృత్యువాతకు గురైంది, తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్ళగా, తాత నీటి సంపు వద్దకు వెళ్లి కాళ్లు కడుక్కుందామని వెళ్లి చూడగా సంపులో పడి ఉంది, సంపులో పాపను చూసి బోరున విలపించారు ఏడుపును విని చుట్టుపక్కల లోని జనం తక్షణం, 108 అంబులెన్స్ సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికి పాప మృతి చెందినట్లు, వైద్యులు దురకరించారు ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఘటన స్థలానికి వెళ్లి, పరిశీలించారు పాపని చూడడానికి, వెళ్లిన వారంతా గ్రామంలో అన్నిటి

# మట్టిలో మాణిక్యం

(మొదటి తరువాయి)

జీవంతం చేసి, పల్లె జీవనశైలిని ప్రతిబింబిస్తూ, తెలంగాణ పల్లె ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. బోనాల పాటలు, బతుకమ్మ పాటలు, ఇతర పల్లె గీతాల రూపంలో ఆమె స్వరం తెలంగాణ జానపద సంస్కృతికి ఒక విన్నూతన ఆకర్షణగా మారింది. ఈ మధ్యకాలంలో ఆమె జీవితానికి సరికొత్త మలుపు తీసుకువచ్చిన “పుష్ప-2” సినిమాలో పాడిన “ఫీలింగ్ పాట” దేశం నలుమూలల ఆమె ప్రతిభకు ఉన్న ఘనతను చూపించింది. ఆ పాట ఆమె జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. నెట్టింట్లో ఆ పాట హల్‌చల్ చేయగానే దేశమంతా “దాస లక్ష్మి ఎవరు?” అనే ప్రశ్న వేగంగా గాలి మీద ప్రయాణించింది. తెలంగాణ నుంచి మహారాష్ట్ర వరకు, అక్కడి నుంచి మరిన్ని భాషలకూ ఆమె స్వరం విస్తరించింది. “ఈ జన్మ నా పాటకే అంకితం” అని నడిరోడ్డుపై నిలబడి గర్వంగా చెప్పగల గాయకురాలు దాస లక్ష్మి మాత్రమే. తన పాటలతో ఆమె పల్లె సంస్కృతిని గ్లోబల్ స్టేజ్‌కు చేర్చింది. బంజారా భాషతో పాటు మరాఠీలోనూ పాడి, సాంప్రదాయ గీతాలకు కొత్త కాంతిని తీసుకువచ్చింది లక్ష్మి కేవలం పాట పాడటమే కాదు, తన ప్రతిభను ప్రతీ రంగంలో చూపించింది. ఆమె పాటలలోని భావప్రాప్తి, పదాల సరసం, గానతీరు ఎవరికైనా ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. ఆమె పాడే ప్రతీ పాట తనదైన ముద్రతో శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేస్తుంది. ఈ గానతార ప్రతిభకు సాక్ష్యంగా నిలిచే ప్రతీ పాట ఓ కళాఖండం తన సంగీత ప్రయాణం సాధారణంగా ప్రారంభమైంది. గ్రామోత్సవాల్లో తన గొంతుతో పల్లె ప్రజల గుండెల్లో ప్రాణం నింపింది. అదే సరళ గానం ఆమెను నేడు సినిమా ప్రపంచానికి పరిచయం చేసింది. “పుష్ప-2”లో పాడిన ఆ పాట జానపద గీతాలకూ, ఆమె జీవితానికీ విప్లవాత్మకమైన మలుపు తీసుకొచ్చింది. ఆమె గొంతు ఎంతటి శక్తివంతమో, ఆ పాటల ప్రాముఖ్యత అంతే విశేషమైనది. దాస లక్ష్మి పాటలు కేవలం వినిపించేవి కాదు, వాటికి ఒక జీవం ఉంటుంది. ప్రతి పాటకు ఓ హృదయం ఉంటుంది. ఈ గాయని గొంతు శ్రోతలను ఆ పాటలలో నిండుగా ముంచెత్తుతుంది తెలంగాణ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ఈ జానపద గాయనికి ఇప్పుడు ప్రపంచం అభిమానిగా మారింది. దాస లక్ష్మి మరిన్ని గీతాలను పాడాలని, ఆమె పాటలు మరింత విస్తరించాలని ఆమె అభిమానులు మాత్రమే కాదు, తెలుగు ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారు. “తెలంగాణ గాన తార”గా ఆమె పేరు చిరస్మరణీయం కావడం ఖాయం. “ఈ జన్మ నా పాటకే అంకితం” అని నడిరోడ్డుపై నిలబడి గర్వంగా చెప్పగల గాయకురాలు దాస లక్ష్మి మాత్రమే. పల్లె వనంలో కలివిడిగా పుట్టిన ఆమె గొంతు, తెలంగాణ గాయక ప్రపంచానికి ఓ మణిహారంలా అలంకరించుకుంది. ఊరిపాటలు, బతుకమ్మ పాటలు, బోనాల గీతాలు ఆమె స్వరంతో ప్రాణం పొంది, ఈ మట్టి వాసనను విశ్వవ్యాప్తంగా చిమ్మించాయి. కానీ ఆమె ప్రతిభకు అసలైన గౌరవం ఇప్పుడు లభించింది. “పుష్ప-2”లో పాడిన ఆ పాట ఆమె గానానికి సరికొత్త అర్థాన్ని ఇచ్చింది. ఆ పాట ఒక్కసారి నెట్టింట్లో హల్‌చల్ చేయగానే దేశమంతా “దాస లక్ష్మి ఎవరు?” అనే ప్రశ్న వేగంగా గాలి మీద ప్రయాణించింది. తెలంగాణ నుంచి మహారాష్ట్ర వరకు, అక్కడి నుంచి మరిన్ని భాషలకూ ఆమె స్వరం విస్తరించింది. ఒక గ్రామీణ గాయని, జానపద గీతాలకు ప్రాణం పోసే కళాకారిణి, ఒక పెద్ద మ్యూజికల్ స్టేజ్‌పైకి ఎలా చేరుకోగలదో ఆమె తన జీవితంతో నిరూపించింది. లక్ష్మి కేవలం పాట పాడటమే కాదు, తన ప్రతిభను ప్రతీ రంగంలో చూపించింది. ఆమె పాటలలోని భావప్రాప్తి, పదాల సరసం ఎవరిని అయినా ఆశ్చర్యపరుస్తాయి. తన స్వరం ఎంత గాఢమైనదో, అంతే సరసమైనదూ. బంజారా భాషలోనూ మరాఠీలోనూ ఆమె పాడిన పాటలు వింటే, సంగీతానికి భాషా అవరోధాలు లేవని తెలిపోతుంది. మరి దాస లక్ష్మి పాటలు ఎందుకు ప్రత్యేకం? ఆమె పాడితే పాట కేవలం సంగీతం కాకుండా మనసుకు తగిలే అనుభూతిగా మారుతుంది. “పల్లె జీవితం అనేది ఈ పాటలో ఉంది” అని చెప్పగలిగే సౌందర్యం ఆమె పాటలలో కనిపిస్తుంది. అది జానపద గీతం కావచ్చు, బతుకమ్మ సాంప్రదాయ గీతం కావచ్చు, పల్లె మట్టిలో ఆడిపాడే పాటల హృదయాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో ఆమె ముందుంది. తన సంగీత ప్రయాణం సాధారణంగా ప్రారంభమైంది. గుండెల్లో ఆర్ద్రత, గొంతులో అద్భుతం కలగలసిన ఈ గాయని తొలిసారిగా గ్రామోత్సవాల్లో పాడినప్పుడే తన ప్రతిభను చాటింది. అదే సరళ గాన తీరు ఇప్పుడు పల్లెపాటలకు సినిమాల గడప తెరిచింది. తన పుష్ప-2 పాట ద్వారా సాంప్రదాయ గాయకులు కూడా ప్రపంచ స్థాయి స్టేజ్‌పై నిలవగలరని నిరూపించింది ఆమె గొంతు ఏనాడూ భిన్నంగా ఉండదుబీ కానీ ఏ పాటకు పాడినా, ఆ పాట ప్రత్యేకతను తనదైన శైలిలో వెలిగిస్తుంది. ఇది దాస లక్ష్మి మాత్రమే చేయగలిగిన మాయ. ఆమె పాటలు వింటూ, పల్లె జీవనాన్ని తలచుకుంటే, మనసు విపరీతంగా నిండిపోయినట్లవుతుంది. మరి ఈ గాన తారకు ఇప్పుడు ఒక్కసారిగా వచ్చిన గుర్తింపు ఎందుకు? ఎందుకంటే, దాస లక్ష్మి పాటలు కేవలం వినిపించేవి మాత్రమే కాదు, వాటికి ఓ జీవం ఉంటుంది. తను పాడే ప్రతి పదం శ్రోతను స్పృశిస్తుంది, అనుభూతిని మిగులుస్తుంది. తెలంగాణ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ఈ జానపద గాయనికి ఇప్పుడు ప్రపంచం అభిమానిగా మారింది. తెలంగాణ సంగీత సంపదను ప్రపంచానికి పరిచయం చేసిన దాస లక్ష్మి మరింత ఘనత అందుకోవాలని, ఆమె పాటలు మరింత విస్తరించాలని తెలుగు ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారు. “తెలంగాణ గాన తార”గా ఆమె పేరు చిరస్మరణీయం కావడం ఖాయం.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ప్రటిష్ట బందోబస్తు

**-ముఖ్యమంత్రి చేతుల మీదుగా గ్రూప్ 4 తో సహా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత**

**-రామగుండం కమిషనర్. ఎం శ్రీనివాస్.**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, 3 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



రేపు ముఖ్యమంత్రి అభ్యర్థులకు గ్రూప్-4తో పాటుగా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేత పలు అబివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలలో భాగంగా పెద్ద కల్వలలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్నందున పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా పెద్దపల్లి రంగంపల్లి లోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిపి భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. మొత్తం 2000 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు . ఎస్పీలు-07, అదనపు ఎస్పీలు- 03, డి.ఎస్.పి/ ఏసిపి లు - 15, సిఐ లు-.48, ఎస్ఐ లు ౹124, మహిళా ఎస్ఐ లు ౹15, ASI/H లు -316., PC లు - 846, హోంగార్డు లు -384 మంది, క్యూఆర్ టి మెంబెర్స్ ౹70, స్పెషల్ పార్టీ లు -10 పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి తెలిపారు. పెద్దపల్లి కలెక్టరేట్ లోని హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్,శిల పలకాల ప్రారంభోత్సవాల, రూఫ్ టాప్, పబ్లిక్ మీటింగ్, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతాపరమైన సూచనలు అందజేశారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డీఎస్పీ/ఏసిపి. లు ఇంచార్జ్ లుగా బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రోప్ పార్టీలు, రోడ్ ఓపెనింగ్ పార్టీ లు, పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్, బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన , మంచిర్యాల డిసిపి భాస్కర్ , కొమరం భీం ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సీ.రాజు, రాజన్న సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ.చంద్రయ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎసిపిలు, సీఐ లు, ఎస్ఐ లు బందోబస్త్ కు హాజరైన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రోగుల సంఖ్యకు అనుగుణంగా మందులు సరఫరా చేయండి

**గద్వాల, డిసెంబర్ 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**




ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య కు అనుగుణంగా మందులు సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం గద్వాల పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలపై రోగులు స్థానిక ప్రజలు వైద్య సిబ్బందితో మాట్లాడి సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న సౌకర్యాలకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కొత్తపల్లి పల్లె దవాఖానాలో ఫ్యాంటాఫ్ సిరఫ్ గ్యాస్ వంటి 20 రకాల మందులు కొరతగా ఉన్నాయన్నారు. డైక్లో పారాసెట్మాల్ ఒక్కటీ కూడా లేవన్నారు. ప్రస్తుత ఆసుపత్రి అద్దె భవనంలో అది కూడా ఒక గదిలో మాత్రమే ఉందని, నూతన బిల్డింగ్ ఇంకా నిర్మాణంలో ఉందని, కేవలం ముగ్గురు సిబ్బందితో ఆసుపత్రిని నడిపిస్తున్నారని అన్నారు. ఫార్మసిస్టు లేరని ఎటువంటి రక్త పరీక్షలు చేయడం లేదన్నారు. రామ్ నగర్ లో బస్తీ దవఖానకు సొంత భవనం ఉండగా, అందులోనే అర్బన్ సెంటర్ ను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ ఆసుపత్రికి 60 రకాల మందులు అవసరం ఉండగా కేవలం 15 నుండి 20 రకాల మందులు మాత్రమే సరఫరా చేస్తున్నారని అన్నారు. అత్యంత ముఖ్యమైన దగ్గుకు, గొంతునొప్పికి మందులు అసలు రావడం లేదన్నారు ఫార్మసిస్టు ల్యాబ్ టెక్నీషియన్ లేరన్నారు. రాత్రి వేళల్లో ఆసుపత్రిలోకి అసాంఘిక శక్తులు ప్రవేశించి మద్యం సీసాలు విసిరి ఆసుపత్రి లోని డోర్ల అద్దాలు ల్యాబ్ లో అద్దాలు పగలగొట్టారని అన్నారు. ఆసుపత్రి బయట ప్రతి నిత్యం మద్యం బాటిల్ లు కనిపిస్తున్నాయని అన్నారు ఆసుపత్రి బయట మల, మూత్ర విసర్జనలు చేయడం వల్ల అపరిశుభ్ర వాతావరణం పెరిగిందని దీనివల్ల రోగులు ఎవరూ ఆసుపత్రికి రావడానికి ఆసక్తి చూపించడం లేదని అన్నారు. ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పోయి ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్న పరిస్థితిని తాము గమనించామన్నారు. సర్వేలో వచ్చిన సమస్యలపై ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నట్టు తెలిపారు. ఈ సర్వేలో బాబన్న, ప్రవీణ్, చంద్రన్న, వెంకటేష్, సుధాకర్, ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్ కుమార్, శివ, పాల్గొన్నారు.